ప్రజాశక్తి
గురువారం 17 అక్టోబర్ 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

దంచికొట్టిన వాన

- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- చెరువులను తలపిస్తున్న పొలాలు
- కొండపిలో అత్యధికంగా 10 సెంటీమీటర్ల వర్షం
- రామన్న చెరువుకు పడిన గండి
- నేడు కూడా పాఠశాలలు, కళాశాలలకు సెలవు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో పలుచోట్ల జోరున వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ హెచ్చరించిన విధంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురియటంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్షపునీటితో పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. కొండపి మండలంలో అత్యధికంగా 10 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. జిల్లాలోని పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. చదలవాడ వద్ద రామన్నచెరువుకు గండి పడి జాతీయరహదారిపైకి నీరు చేరింది. దీంతో అధికారులు యుద్ధప్రాతిపదికన గండిని పూడ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో మరో 24 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లాలోని ▶ 3లో

చినగంజాంలో 267.8 మి.మీ.ల వర్షపాతం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

భారీవర్షాల కారణంగా జిల్లాలో అధికంగా వర్షపాతం నమోదవుతోంది. గడచిన 16 రోజుల కాలంలో సగటున 10 రోజుల పాటు వర్షాలు కురిశాయి. జిల్లాలో ఈ నెల 16 వరకు సాధారణ వర్షపాతం 108.6 మిల్లిమీటర్లు కాగా 161.8 మి.మీ వర్షపాతం నమోదయింది. గత నెల మొదటి వారంలో కురిసిన వర్షాల కారణంగా జిల్లాలోని వేమూరు, రేపల్లె నియోజకవర్గాల పరిధిలోని రైతులు పంటలను నష్టపోయారు. లంక గ్రామాలు వరదనీటిలో మునిగాయి. వరద ప్రభావం ▶ 2లో

గుండ్లకమ్మ ప్రాజెక్టు 4 గేట్లు ఎత్తి.. నీటిని పంపిస్తున్న దృశ్యం

రామన్న చెరువుకు పడిన గండిని పూడ్చిస్తున్న అధికారులు

రామన్న చెరువుకు పడిన గండి విషయంపై మాట్లాడుతున్న కలెక్టర్

నాగులుప్పలపాడు మండలం, ఉప్పుగుండూరులో నీటమునిగిన పొలాలు

వాగుల వద్ద పరిస్థితిని పరిశీలిస్తున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి

రామన్న చెరువుకు పడిన గండిని పరిశీలిస్తున్న ఎస్పీ దామోదర్

హైకోర్టు ఉత్తర్వులను ఏపీఎంకు అందజేస్తున్న వీవోఏ

వీవోఏలకు హైకోర్టులో ఊరట

విధుల్లో కొనసాగించాలని ఆదేశం

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండల పరిధిలో ఎన్నో ఏళ్లతరబడి డ్వాక్రా వీవోఏలుగా పనిచేస్తున్న బుక్ కీపర్లు, ఉద్యోగులను ఏ విధమైన కారణాలు లేకుండా.. రాజకీయ కారణాలతోనే గత నెల విధుల నుండి తొలగించారు. తమను విధుల నుంచి తొలగించడం పట్ల అన్యాయం జరిగిందని బుక్ కీపర్లు అధికారులకు మెరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. జరుగుమల్లి మండల పరిధిలోని వీవోఏలు కొండూరి జీవనజ్యోతి (జరుగుమల్లి-2), కె. రాములమ్మ (చింతలపాలెం-1), యన్. శ్యామల (చింతలపాలెం-2) హైకోర్టుని ఆశ్రయించారు. హైకోర్టు ఆధారాలను పరిశీలించి.. ఆ వీవోఏలను విధుల్లో కొనసాగించాలని వెలుగు ఏసీకి, ఏపిఎంకి ఇంజక్షన్ ఆర్డర్ పాస్ చేసింది. ▶ 2లో

అంధకారంలో మార్కాపురం వైద్యశాల

- ఇబ్బందులు పడ్డ గర్భిణులు, బాలింతలు, ఇతర రోగులు
- తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్

▶ 8లో

కొట్టుకుపోయిన చేపలు

- వర్షాలకు పెళ్లూరు చెరువు నీరు పొంగటం వల్లే..
- రూ.3 లక్షల నష్టం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

భారీ వర్షాలతో ఒంగోలు మత్స్య సహకార సంఘం పరిధిలోని పెళ్లూరు చెరువులో నీరు పొంగటంతో నీటితోపాటు చేపలు కొట్టుకుపోయి సుమారు రూ.3 లక్షలు నష్టం వచ్చినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ చెరువు ఇన్ లెట్ కాలువ ద్వారా బయటకుపోతున్న మత్స్యసంపదను కాపాడుకునేందుకు కాలువలో రైతులు ఏర్పాటుచేసిన ఇనుప వలలు కూడా దెబ్బతిన్నట్లు ఆయన చెప్పారు. పరిస్థితిని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా దష్టికి తీసుకు వెళ్ళగా, ఆమె ఈ ఇన్ లెట్ కాలువను సందర్శించి దెబ్బతిన్న మెష్, వలలను పరిశీలించారు. రైతులకు మరింత నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రవి, ఇతర అధికారులు ఉన్నారు.

పాత మందే..పాత ధరే.!

- పైగా రూ.20 అదనం
- కొన్ని చోట్ల పాఠశాలలకు దగ్గరగా మద్యం దుకాణాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా టెండర్లను పిలిచి లాటరీ ద్వారా మద్యం షాపులను కేటాయించింది. బుధవారం కొత్త మందు తక్కువ ధరకే అందుబాటులో ఉంటుందని మందుబాబు ఆశపడ్డారు. ఎప్పుడెప్పుడు కొత్త మద్యం అమ్ముతారా..? అని ఎదురుచూశారు. అయితే మందుబాబు ఆశలు నెరవేరలేదు. బుధవారం నాడు పాత మందే అమ్మారు.. అది కూడా పాత ధరకే.. పాత ధర రూ.150 ఉండగా షాపుల వాళ్లు రూ.20 అదనంగా మొత్తం రూ.170 తీసుకొని మద్యం బాటిల్ ఇచ్చారు.

యర్రగొండపాలెం మండలానికి ఐదు షాపులు కేటాయించగా అందులో ఒక షాపును బుధవారం కొలుకుల సెంటర్‌లో ప్రారంభించారు. కొలుకుల వెళ్తే రహదారి నిత్యం వాహనాలతో, ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. దీనికి తోడు అక్కడే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యూపి ఉర్దూ పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లాంటి విద్యాసంస్థలు ఉన్నాయి. ఆ ప్రాంతంలోనే నూతనంగా బ్రాందీ షాపును ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంత ప్రజలు పెదవి విరుస్తున్నారు. దీనికి తోడు షాపును నూతనంగా ప్రారంభించడంతో మందుబాబుల సంచారం భారీగా పెరిగింది. ట్రాఫిక్‌కు సైతం ▶ 2లో

శింగరాయకొండలో వైన్ షాప్ వద్ద మందుబాబులు

యర్రగొండపాలెంలో కొత్త మద్యం షాప్ వద్ద..

పాత మందే..పాత ధరే..

(మొదటిపేజీ తరువాయి)

జనసంచారం అంతరాయంగా మారింది. కాగా కొత్త ప్రభుత్వం నాణ్యమైన మద్యాన్ని తక్కువ ధరకే పంపిణీ చేస్తారని భావించినప్పటికీ గత ప్రభుత్వంలోని పాత మద్యాన్నే విక్రయించి.. క్వాటర్ బాటిల్‌కు అదనంగా రూ.20 వసూలు చేస్తున్నట్లు మందుబాబులు ఆరోపిస్తున్నారు. ఏమైనా మద్యం షాపును నిత్యం రద్దీగా ఉండి, పాఠశాలలు ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేయడం సరైనది కాదని పలువురు పేర్కొంటున్నారు.

మద్యం కోసం పడిగాపులు

శింగరాయకొండ: ప్రభుత్వం నూతన మద్యం షాపులకు లాటరీలు నిర్వహించి షాపులను కేటాయించిన నేపథ్యంలో బుధవారం నాడు ఉదయం 10 గంటలకు కొత్త కొత్త రకాల మద్యం వస్తుందని మందుబాబులు ఎదురుచూశారు. కొత్త రకం రాకపోగా పాత మందు కూడా ఉదయానికి రాలేదు. దీంతో మందుబాబులు బుధవారం రాత్రి వరకు ఎదురుచూశారు. బుధవారం రాత్రి శింగరాయకొండలో మద్యం షాపులు తెరుచుకోలేదు. శింగరాయకొండలో ఆరు మద్యం షాపులు లాటరీ ద్వారా దక్కించుకోగా యాజమానులకు రాత్రి వరకు షాపులో మద్యం అందుబాటులోకి రాలేదు. బుధవారం రాత్రి ఊరిచివర ఉన్న ఒక షాపునకు మద్యం వచ్చిందని తెలిసి.. మందుబాబులు అక్కడికి పరుగుతీశారు. షాపు వద్ద మద్యం కోసం క్యూ కట్టారు. యాజమానులు పూజలు నిర్వహించిన తర్వాత అమ్మకాలు మొదలుపెట్టారు.

ప్రభుత్వ స్థలం కబ్జా

మరుగుదొడ్లను కూల్చివేసిన ఆక్రమణదారులు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలిలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. పొదిలి పట్టణంలో దశాబ్దాలుగా పెద్ద బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ పోరంబోకు స్థలం ఉంది. ఈ స్థలం పక్కనే పాతూరు-కొత్తూరు మధ్య పీతి వాగు ఉంది. పొదిలి పట్టణంలోని పాతూరు-కొత్తూరు రెండు ప్రాంతాలు కలిపేందుకు ఇక్కడ బ్రిడ్జి కట్టారు. ఈ బ్రిడ్జి పక్కనే ఉన్న ఈ ప్రభుత్వ స్థలంలో ప్రజలకు ఉపయోగపడేందుకు ముఖ్యంగా ఈ సెంటర్లో నిలబడే ప్రయాణికులు, ప్రజల సౌకర్యార్థం నగర పంచాయతీ మరుగు దొడ్లు నిర్మించేందుకు అనుమతించింది. అప్పట్లో మరుగుదొడ్ల భవన నిర్మాణం నిర్వహణ కోసం ఫ్రెండ్స్ సంక్షేమ సేవా సంఘం అనే స్వచ్ఛంద సేవా సంస్థకు అప్పటి మేజర్ పంచాయతీ కార్యదర్శి జి నాగేశ్వరరావు 25 సంవత్సరాల లీజుకు ఇచ్చారు. అప్పటి నుంచి మరుగుదొడ్ల నిర్వహణలో స్వల్ప మొత్తాన్ని రుసుముగా తీసుకుంటూ సేవలందిస్తున్నారు. కోట్ల రూపాయల విలువగల ఈ స్థలం తమదంటూ సుమారు ఏడాదిన్నర క్రితం కొందరు ఆక్రమణకు ప్రయత్నించి తలుపులు పగలగొట్టారు. టాయిలెట్లను ధ్వంసం చేశారు. అప్పట్లో ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో నగర పంచాయతీ కమిషనర్ ఫిర్యాదు చేయడంతో అక్రమదారులపై ఎఫ్ఐఆర్ నమోదయింది. ఈ స్థలం ఎవరిదో తేల్చాలంటూ అప్పటి పోలీసులు మండల మెజిస్ట్రేట్ (తహశీల్దారు)కు ఉత్తరం రాశారు. ఈ సందర్భంగా మండల తహశీల్దారు దశాబ్దాలుగా ప్రభుత్వ పోరంబోకుగా ఉన్న ఈ స్థలం ప్రభుత్వానికి లేదా నగర పంచాయతీకి

ఆక్రమణదారులు కూల్చివేసిన మరుగుదొడ్లు

చెందుతుందని తీర్మానించి ఉత్తరం ఇచ్చారు. అప్పట్నుంచి ఎఫ్ఐఆర్ నమోదైన ఆక్రమణదారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో తాజాగా మరోసారి బరితెగించిన ఆక్రమణదా రులు ఏకంగా మంగళవారం అర్ధరాత్రి మరుగుదొడ్లు ఉన్న భవన కట్టడాలను కూల్చివేశారు. ఈ విషయంపై నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులు వివరణ ఇస్తూ ఈ స్థలం ప్రభుత్వానిదేనని గతంలో తహశీల్దారు ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. పెద్ద బస్టాండ్ సెంటర్లో మరుగుదొడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించే గతంలో ఇక్కడ ఇవి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాజాగా మరుగుదొడ్లను కూల్చివేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. గతంలోనే పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినందున మరోసారి ఆక్రమణదారులు మరుగుదొడ్డి భవనాన్ని కూల్చివేయడంపై రెవెన్యూ అధికారులతో కలిసి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

వీవోఏలకు హైకోర్టులో ఊరట..

(మొదటిపేజీ తరువాయి)

లేని యెడల అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని హైకోర్టు హెచ్చరించింది. వీవోఏలు హైకోర్టు ఉత్తర్వులను జరుగుమల్లి వెలుగు ఏపిఎం జయరాజ్‌కు కాపీలు అందజేశారు. ఈ విషయం ఉన్నతాధికారులకు వివరించి.. తగు చర్యలు తీసుకుంటామని జరుగుమల్లి ఎపిఎం జయరాజ్ తెలిపారు.

చినగంజాంలో 267.8 మి.మీ.ల వర్షపాతం

(మొదటిపేజీ తరువాయి)

నుంచి వారు ఇంకా కోలుకోకముందే అల్పపీడనం కారణంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు తమ పంటలను ఎలా కాపాడుకోవాలన్న ఆందోళనలో ఉన్నారు. జిల్లాలోని చినగంజాం మండలంలో అత్యధికంగా 267.8 మి.మీ, చుండూరు 251.6 మి.మీ, అమృతలూరు 213.8మి.మీ, చీరాల 213.2 మి.మీ, సంతమాగులూరు 193.9 మి.మీ, కర్లపాలెం 159.4 మి.మీ, పిట్టలవానిపాలెం 155.5 మి.మీ వర్షపాతం గడిచిన 16 రోజుల్లో నమోదయింది. ఈ కారణంగా కొన్ని ప్రాంతాల్లో వరి, పత్తి, మినుము పంటలకు నష్టం వాటిల్లనుంది. ఇదే తీరున వర్షాలు పడితే తీవ్రస్థాయిలో నష్టపోతామన్న ఆందోళనలో రైతులున్నారు.

జలమయమైన లోతట్టు ప్రాంతాలు, కాలనీలు

భారీవర్షాల కారణంగా జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలు, కాలనీలు జలమయ మయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన జగనన్న కాలనీలు అత్యధికంగా నీటమునిగాయి. చీరాల, భట్టిప్రోలు ప్రాంతాల్లో చేనేత కార్మికులకు చెందిన మగ్గం గుంటలలోకి నీరు చేరాయి. దీంతో నేత పనులు నిలిచిపోయాయి. వర్షాల కారణంగా రోజువారీగా పనులకు వెళ్లేవారు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని చినగంజాంలో గడిచిన వారం రోజుల్లో అత్యధికంగా వర్షపాతం నమోదయింది. భారీవర్షాల కారణంగా చిన్నగంజాం మండలం పెదగంజాం గ్రామం నుండి పూర్తిగా రాకపోకలు స్తంభించాయి. వరదల కారణంగా గ్రామం చుట్టుపక్కల ఉన్న వాగులు, కాలువలు నిండుకుండలను తలపించాయి. పెదగంజాం-చిన్నగంజాం కలిపే ఎన్టీఆర్ వారధి నుండి పెదగంజాం కలిపే రోడ్డు మధ్యలో ఉన్న తూముల బ్రిడ్జి పూర్తిగా మునిగిపోవడంతో రాకపోకలు స్తంభించాయి. ఉప్పుగుండూరు-పెదగంజాం మధ్య నాగన్న వాగు, రైల్వే అండర్ పాస్ మునిగి, అలుగు పారటంతో రాకపోకలు స్తంభించాయి. పెదగంజాం నుండి కనపర్తి వెళ్లే మార్గమధ్యంలో బకింగ్ హామ్ కెనాల్ ఉగ్రరూపం దాల్చడంతో రాకపోకల స్తంభించాయి. పర్చూరు వాగు చప్టా మీదుగా వరదనీరు ప్రవహించడంతో మండల కేంద్రానికి రాకపోకలు స్తంభించాయి. చిన్నగంజాం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు బుధవారం పరిశీలించారు. గత నాలుగు రోజుల కురుస్తున్న వర్షాలకు పెద్దగంజాం పల్లిపాలెంలో వరద ఉధతి పెరిగింది. దీంతో పలు నివాసాల్లోకి నీరు చేరాయి. ఎగువ ప్రాంతాలలో వరద నీరు ఉదత్తి పెరగడంతో బకింగ్ హామ్ కాలువ, నాగన్న వాగు చప్టా, కొంగల వాగు చప్టాలు పొంగిపొర్లుతున్నాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆయా వాగులను పరిశీలించారు. అలాగే నీట మునిగిన పంటలను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి పంటల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. స్థానికులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

చినగంజాం ప్రాంతంలో ఎస్పీ తుషార్‌డూడి పర్యటించారు. వరదనీటి ముంపునకు గురవడానికి అవకాశం వున్న ప్రాంతాలలోని ప్రజలు సురక్షితమైన పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచించారు. వర్షాల కారణంగా వాగులు పొంగి పొర్లుతున్నాయని, కొన్ని చోట్ల వరద నీరు కల్వర్టులు, బ్రిడ్జిలు, రోడ్లపై నుండి ప్రమాదకరంగా ప్రవహిస్తున్నందున ఉధతంగా ప్రవహించే వరద నీటి ప్రవాహాలను దాటే ప్రయత్నం చెయ్యవద్దన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ప్రజలకు సూచించారు. వీలైనంతవరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. రానున్న మరో రెండు రోజుల్లో కూడా అల్పపీడన ప్రభావం కారణంగా భారీవర్షాలు పడతాయని వెల్లడవుతున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన మద్దాల మాలకొండయ్య కుమారుడు మద్దాల బాలాజీకి చెందిన G3831650 నెంబరు గల ఒరిజినల్ పాస్పోర్ట్ కనిగిరిలో ఆటోలో వెళుతుండగా పోయినది.ఎవరికైనను దొరికినచో కింది చిరునామాకు తెలియపరచగలరు.

ఇట్లు
మద్దాల బాలాజీ
తండ్రి మాల కొండయ్య
2-68, నాగిరెడ్డిపల్లి
వెలిగండ్ల మండలం
ప్రకాశం జిల్లా, ఏపీ, 523223
మొబైల్ నెంబర్ 9703273129

నోటీసు
మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ.నెం: 166/2022
ఇన్
ఇ.పి.నెం: 5/2018

బిట్వీన్
వీరిశెట్టి క్రిష్ణ ...... క్లెయిమ్ పిటీషనర్
వర్సెస్
పువ్వాడ రాధాక్రిష్ణ మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

జె.డి.ఆర్-2,
ఆర్-3). పోలిశెట్టి మాధురి,
భర్త: శిఖాకొల్లి శ్రీనివాస్
తండ్రి : లేట్ పోలిశెట్టి సుబ్బరత్నం
నివాసం : డోర్ నెం: 7-1-33,
సాయిబాబా గుడి ఎదురు లైన్, హరేరామ్ బజార్
ఒంగోలు సిటీ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై ఇ.పి. నందు క్లెయిమ్ పిటీషనర్ దాఖలు చేయగా ఇందు విషయమై ఆర్-3 నోటీసు కొరకు మరియు ఎటువంటి ఆక్షేపణలున్న తేదీ: 21-10-2024న ఉదయం 10 గంటలకు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు నందు హాజరై వారి మనవి చేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయమై ప్రతివాదికి పరోక్షముగ తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వై.విజయ్ వర్ధన్
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9966776653.

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఒంగోలు
AS No : 11/2024

అరని శ్రీను అండ్ అదర్స్ .... అప్పిలెంట్
వర్సెస్
తెలగంశెట్టి కోటేశ్వరరావు అండ్ అదర్స్ .... రెస్పాండెంట్స్

To
R8) తెలగం శెట్టి మెహర్ సాయి వెంకట్,
తండ్రి (లేటు) బాబురావు, సాఫ్ట్ వేర్ ఎంప్లాయి,
ఈతముక్కల గ్రామం, కొత్తపట్నం మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ అప్పీలులో 8వ రెస్పాండెంట్‌కు నోటీసులు జారీ కానందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తమై పేపర్ ద్వారా ప్రకటనకు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు తేది 14-11-2024న వాయిదా అయి ఉన్నది. కావున పై తెలిపిన కోర్టు నందు ఉదయం 10గంటల30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయను. అట్లు కానీ యెడల పైకేసు మీపరోక్షమున తీర్మానించ బడునని తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తరుల మేరకు //
ఇట్లు
కోలా శివప్రసాద్
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : 9849240010

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఒంగోలు
IA No : 224/2020
IN
OS No : 28/2015

పర్రె కళ్యాణి అండ్ అదర్స్ ....వాది
వర్సెస్
తన్నీరు నరసింహారావు అండ్ అదర్స్ ...ప్రతివాదులు

To
R4) గార్లపాటి తిరుపతమ్మ
W/o (లేటు) నాగేశ్వరరావు,
R/o 8-390, సుందర నగర్, ఒంగోలు.
R5) గార్లపాటి రజనీకుమారి,
D/o (లేటు) నాగేశ్వరరావు
R/o సుందర నగర్ ఒంగోలు
R6) గార్లపాటి చంద్రశేఖర్,
S/o (లేటు) నాగేశ్వరరావు
R/o సుందర్ నగర్, ఒంగోలు.

పై నెంబర్ OS No: 28/2015 దావా లో రెస్పాండెంట్స్ అయిన R4, R5, R6 వార్ల కు నోటీసులు జారీకానందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తమై పేపర్ ద్వారా ప్రకటనకు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు తేది 01-11-2024 న వాయిదా అయి ఉన్నది. కావున పైతెలిపిన కోర్టు నందు ఉదయం 10గంటల 30నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెయను అట్లు కానీ యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తరుల మేరకు //
ఇట్లు
కోలా శివప్రసాద్
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : 9849240010

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఒంగోలు
IA No : 225/2020
In
OS No : 28/2015

పర్రె కళ్యాణి అండ్ అదర్స్ ....వాది
వర్సెస్
తన్నీరు నరసింహారావు అండ్ అదర్స్ ...ప్రతివాదులు

To
R4) గార్లపాటి తిరుపతమ్మ
W/o (లేటు) నాగేశ్వరరావు,
R/o 8-390, సుందర నగర్, ఒంగోలు.
R5) గార్లపాటి రజనీకుమారి,
D/o (లేటు) నాగేశ్వరరావు
R/o సుందర నగర్ ఒంగోలు
R6) గార్లపాటి చంద్రశేఖర్,
S/o (లేటు) నాగేశ్వరరావు
R/o సుందర్ నగర్, ఒంగోలు.

పై నెంబర్ OS No: 28/2015 దావా లో రెస్పాండెంట్స్ అయిన R4,R5,R6 వార్ల కు నోటీసులు జారీ కానందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తమై పేపర్ ద్వారా ప్రకటనకు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు తేది 01-11-2024 న వాయిదా అయి ఉన్నది. కావున పై తెలిపిన కోర్టు నందు ఉదయం 10గంటల 30నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయను అట్లు కానీ యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తరుల మేరకు //
ఇట్లు
కోలా శివప్రసాద్
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : 9849240010

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఒంగోలు
IA No : 223/2020
In
OS No : 28/2015

పర్రె కళ్యాణి అండ్ అదర్స్ ....వాది
వర్సెస్
తన్నీరు నరసింహారావు అండ్ అదర్స్ ...ప్రతివాదులు

To
R4) గార్లపాటి తిరుపతమ్మ
W/o (లేటు) నాగేశ్వరరావు,
R/o 8-390, సుందరనగర్, ఒంగోలు.
R5) గార్లపాటి రజనీకుమారి,
D/o (లేటు) నాగేశ్వరరావు
R/o సుందరనగర్ ఒంగోలు
R6) గార్లపాటి చంద్రశేఖర్,
S/o (లేటు) నాగేశ్వరరావు
R/o సుందర్ నగర్, ఒంగోలు.

పై నెంబర్ OS No : 28/2015 దావా లో రెస్పాండెంట్స్ అయిన R4,R5,R6, వార్లకు నోటీసులు జారీ కానందున శ్రీకోర్టు వారు మీ నోటీసు నిమిత్తమై పేపర్ ద్వారా ప్రకటనకు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు తేది 01-11-2024 న వాయిదా అయి ఉన్నది. కావున పై తెలిపిన కోర్టు నందు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయను అట్లు కానీ యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తరుల మేరకు //
ఇట్లు
కోలా శివప్రసాద్
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : 9849240010

ప్రజాశక్తి 3
గురువారం 17 అక్టోబర్ 2024

దంచికొట్టిన వాన

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాలలు, కళాశాలలకు గురువారం కూడా సెలవు ప్రకటిస్తూ కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాలు జారీ చేశారు.

అల్పపీడన ప్రభావంతో వానలు దంచికొడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేని వర్షం పడుతోంది. జిల్లా కేంద్రమైన ఒంగోలు, సింగరాయకొండ, పామూరు, టంగుటూరు, కొత్తపట్నం, పొదిలి, మార్కాపురం, దోర్నాల, అర్ధవీడు, కనిగిరి, యర్రగొండపాలెం మండలాలలోని పలు గ్రామాలలో కురిసిన వర్షాలతో కాలనీలు జలమయ మయ్యాయి. జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఆర్టీసి బస్టాండ్, హౌసింగ్ బోర్డు కాలనీ, భాగ్యనగర్, ధారావారితోటతో పాటు శివారు కాలనీలైన కేశవరాజుగుంట, బలరాంకాలనీ, నేతాజీ కాలనీ, నెహ్రూ నగర్, మదర్ థెరిస్సా కాలనీలు జలమయ ంమయ్యాయి. కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత పర్యటించి వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు

భారీ వర్షాలతో జిల్లాలోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఒంగోలు సమీపంలోని నల్లవాగు, ముదిగొండ వాగు నిండటంతో చప్టాలపై నీరు పొంగిపొర్లుతోంది. లోతట్టు ప్రాంతాలలోని కాజ్‌వేలు, చప్టాల వద్ద రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, సచివాలయ అధికారుల ఆధ్వర్యంలో గస్తీ ఏర్పాటు చేశారు. వర్షాలు తగ్గే వరకు రాకపోకలకు అనుమతించవద్దని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెం బీచ్‌లోకి సందర్శకులను అనుమతించకుండా తహశీల్దార్ పి.మధుసూదన రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి ఏ.చంద్రశేఖర్ రెడ్డి, మెరైన్ పోలీసులు గస్తీఏర్పాటు చేశారు.

రామన్న చెరువుకు గండి

నాగులుప్పలపాడు మండలం చదలవాడ రామన్న చెరువుకు గండి పడింది. దీంతో కలెక్టర్ తమీమ్ అన్సారియా చదలవాడ రామన్న చెరువు గండిని పరిశీలించారు. గండిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ రిలీఫ్ ఫోర్స్(ఎన్‌డిఆర్ఎఫ్) బలగాలు రామన్న చెరువు వద్దకు చేరుకొని రాకపోకలను నియంత్రిస్తున్నారు.

కంభం చెరువును పరిశీలించిన జెసి

భారీ వర్షాలు, ఫ్లాష్ ఫ్లడ్స్ నేపథ్యంలో ఆసియాలో అతిపెద్ద చెరువు కంభం చెరువును సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ బుధవారం పరిశీలించారు. చెరువు గట్లను పరిశీలిస్తూ ఉండాలని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఐదు పునరావాస కేంద్రాలలో షెల్టర్

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా లో మొత్తం 35 పునరావాస కేంద్రాలను అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఒంగోలు, టంగుటూరు, కొత్తపట్నం, సింగరాయకొండ మండలాలలో ఐదు పునరావాస కేంద్రాలను తెరచి సుమారు 200 మంది ప్రజలకు షెల్టర్ ఇస్తున్నారు. పునరావాస కేంద్రాలోని ప్రజలకు నాణ్యమైన ఆహారం, తాగునీరు అందించాలని, రోగులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు.

జిల్లాలో 48 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

భారీ వర్షాల కారణంగా జిల్లాలో 48 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కొండపిలో అత్యధికంగా 10 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఒంగోలులో 52.4 మిల్లీమీటర్లు, టంగుటూరులో 99.4, కొత్తపట్నంలో 53.4, నాగులుప్పల పాడులో 44.2, చీమకుర్తిలో 61.2, మద్దిపాడులో 41.8, సంతనూతలపాడులో 35.8, జరుగుమల్లిలో 76.2, శింగరాయకొండలో 78.6, తాళ్ళూరులో 85, ముండ్లమూరులో 22.4, కనిగిరిలో 39.8, హెచ్‌ఎంపాడులో 68.2, వెలిగండ్లలో 31.2, పామూరులో 61.4, సిఎస్‌పురంలో 86.4, పిసిపల్లిలో 56.2, పొన్నలూరులో 67.4, మర్రిపూడిలో 68.8, కెకెమిట్లలో 26.2, దర్శిలో 32.4, దొనకొండలో 27.2, కురిచేడులో 26.8, మార్కాపురంలో 22.8, తర్లుపాడులో 21.8, దోర్నాలలో 35.6, పెద్దారవీడులో 17.2, యర్రగొండ పాలెంలో 15.6, త్రిపురాంతకంలో 13.4, పుల్లలచెరువులో 37.2, గిద్దలూరులో 59.4, రాచర్లలో 48, కొమరోలులో 46.6, బేస్తవారపేటలో 32.8, కంభంలో 12.2, అర్ధవీడులో 18.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

గుండ్లకమ్మ గేట్ల ద్వారా నీళ్లు విడుదల

మద్దిపాడు: గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుండ్లకమ్మ రిజర్వాయర్‌లోకి వరద ఉధృతి పెరగడంతో నాలుగు గేట్ల ద్వారా అధికారులు నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. వర్షపు నీరు ప్రాజెక్టులోకి 16 వేల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా 17305 క్యూసెక్కులు అవుట్ ఫ్లో ఉందని, ప్రస్తుత గుండ్లకమ్మ నీటిమట్టం ఒక టీఎంసీ ఉందని ప్రాజెక్ట్ ఏఈ రామాంజనేయులు తెలిపారు. 2, 6, 7, 8 గేట్లను ఎత్తి నీళ్లను కిందకి వదులుతున్నారు.

మద్యం దుకాణం వద్దని మహిళల నిరసన

ప్రజాశక్తి-కొండపి

ఇళ్ల మధ్యలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయవద్దని కోరుతూ జోరువానలోనే ప్రజలు బుధవారం నిరసన తెలిపారు. కొండపిల్లోని మద్దలూరురోడ్డులో, గొడుగులపాలెం వద్ద మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో గొడుగులపాలెం, దాసిరెడ్డిపాలెం గ్రామాల ప్రజలు నిరసన తెలిపారు. మద్యం షాపు ఏర్పాటు చేస్తున్న సమీపంలోనే అంగన్‌వాడీ కేంద్రం, స్కూళ్లు ఉన్నాయని, చుట్టూ నివాసాలు ఉన్నట్లు తెలిపారు. మద్దులూరు రోడ్డు నిత్యం రద్దీగా ఉండే ప్రదేశంలో ఓ బ్రాందీ షాపు ఉండటం వల్ల ట్రాపిక్ అంతరాయం కలుగుతున్నట్లు తెలిపారు. పాదచారులు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ముందుగానే మంగళవారం రాత్రి ఇళ్ల మధ్యలో మద్యం దుకాణాలను ఏర్పాటు చేయరాదని కోరుతూ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చివరకూ మద్యం దుకాణాల యాజమానులు, అధికారులతో కలిసి మద్దులూరు రోడ్డు చివర మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారు.

నిరసన తెలుపుతున్న మహిళలు

నిధుల గోల్‌మాల్‌పై విచారణ

ప్రజాశక్తి-టంగుటూరు

డ్వాక్రా మహిళలకు సంబంధించిన నిధులు గోల్‌మాల్‌పై బాధితులు మంగళవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై జరుగుమల్లి వెలుగు కార్యాలయంలో బుధవారం విచారణ జరిపారు. కొండపి ఏరియా కోఆర్డినేటర్ కత్తి కళ్యాణ్, మారెళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విచారణ జరిపారు. మూడు గ్రామ సంఘాలకు విఒఎగా పని చేస్తున్న ఎం. జ్యోతిని విచారించారు. ఈ విషయం గురించి తెలుసుకున్న బాధిత మహిళలు అక్కడికి చేరుకొని తమ నగదు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అధికారులను నిలదీశారు.శ్రావణి పొదుపు గ్రూపు సంబంధించి రూ.2,00,000, అంబేద్కర్ గ్రూపు సంబంధించి రూ.45,000 , ధనలక్ష్మి గ్రూపు సబంధించి రూ. 1,30,000, యశ్వంత్ గ్రూపుకు సంబంధించి రూ.99,000 , సంధ్య గ్రూపు సంబంధించి రూ.2,50,000 విఒఎ బ్యాంకు చెల్లించలేదని విచారణలో తేలింది. ఇందులో రూ.1,30,000 ఇతర స్త్రీనిధి గ్రూపులకు చెల్లించానని, మిలిగిన రూ.5,94,000 చెల్లిస్తానని విఒఎ ఎం. జ్యోతి రాత పూర్వకంగా రాసి ఇవ్వడంతో బాధిత మహిళలు శాంతించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం.జయరాజ్ పాల్గొన్నారు.

విచారణ నిర్వహిస్తున్న అధికారులు

పంటలు పరిశీలన

కొండపి : మండల పరిధిలోని ఇలవర, కట్టవారిపాలెం గ్రామాల్లో ఎఒ విజయ కుమార్ బుధవారం పర్యటించారు. రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో కంది, మిరప పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో కంది పంట 1640 హెక్టార్లు, మిరప పంట 35 హెక్టార్లలో సాగు చేసినట్లు తెలిపారు. వర్షాల కారణంగా కంది పంటలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. 3 గ్రాములు కాపరాక్సిక్లోరైడ్ ను లీటరు నీటికి కలిపి మొక్క తడిచేలా పిచికారీ చేయాలన్నారు. గ్రాము కార్బండిజం లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే ఎండు తెగులు రాకుండా నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమములో గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటనారాయణ, భరత్ కుమార్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పొగనారు మడులను అశ్రద్ధ చేయొద్దు

ప్రజాశక్తి-కొండపి

వర్షాల నేపథ్యంలో తేమ వాతావరణం మరి కొన్ని రోజులపాటు కొనసాగే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో పొగనారు మడులను అశ్రద్ధ చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వేలం నిర్వహణాదికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. కొండపి వేలం కేంద్రంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నారుమడుల్లో నీరు నిలవకుండా వెంటనే బయటకు పంపే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నారుమడుల్లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే పొగాకు బోర్డు సాంకేతిక సిబ్బంది లేదా సిటిఆర్ఐ శాస్త్రవేత్తలను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఒంగోలు-కర్నూలు రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలపరిధిలోని యల్లయ్యనగర్ పెట్రోలు బంకు సమీపంలో ఒంగోలు-కర్నూలు రోడ్డుకు అధికారులు మరమ్మతులు చేపట్టారు. అధ్వానంగా రహదారి అనే శీర్షికలో బుధవారం ప్రజాశక్తి దిన పత్రికలో ఓ వార్త ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు బుధవారం సాయంత్రం యుద్ధప్రాతిపదికన తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టారు. తొలుత మోటార్లు పెట్టి రహదారిపై నీటిని తొలగించారు. అనంతరం గుంతల్లో రెడీమిక్స్ ,కంకర తోలి జెసిబిలతో చదును చేశారు. తహశీల్దారు ఆర్.బ్రహ్మయ్య,ఎంపిడిఒ కె. రాఘువేంద్రరావు, సర్పంచి జె. మరియమ్మ, బూదవాడ గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్సు అసోసియేషన్ అధ్యక్షుడు లగడపాటి శ్రీనివాసరావు , పంచాయతీ కార్యదర్శి బి .వెంకటేశ్వర్లు, విఆర్ఒ దాసరి రామారావు,జె. యాకోబు ఆధ్వర్యంలో మరమ్మతు పనులు పూర్తిచేశారు. ప్రస్తుతానికి వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు.

రహదారికి మరమ్మతులు చేయిస్తున్న అధికారులు

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి మద్దిపాడు

విద్యుత్ షాక్ తో ఓ యువకుడు మతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని కొలచనకోటలో బుధవారం చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొలచనకోట సాయి కుమార్ (30) ఎలక్ట్రిషన్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలోని ఓ ఇంటికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు నిచ్చెన వేసుకుని స్తంభం ఎక్కుతున్నాడు. ఈ క్రమంలో సాయికుమార్ విద్యుత్ షాక్ గురై సిమెంట్ రోడ్డుపై పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మతి చెందాడు. మతుడికి భార్య, పదేళ్ల పాప ఉన్నారు. సాయికుమార్ మతదేహాన్ని తహశీల్దారు సుజన్ కుమార్ పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

అదుపుతప్పి లారీ బోల్తా డ్రైవర్, క్లీనర్‌కు గాయాలు

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్

లారీ అదుపుతప్పి బోల్తా కొట్టిన ఘటనలో డ్రైవర్, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని నికరంపల్లి గ్రామ సమీపంలో అనంతపురం-అమరావతి జాతీయరహదారి 544-డిపై బుధవారం సాయంత్రం చేటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. గిద్దలూరు నుంచి ఓ లారీ నిత్యావసర సరుకులతో పలనాడు జిల్లా నరసరావుపేటకు వెళ్తుంది. తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలకు రహదారి సరిగా కనిపించలేదు. ఈ క్రమంలో ఘటనా స్థలం వద్దకు వచ్చే సరికి రహదారిపై ఏదో అడ్డుగా ఉన్నట్లుగా కనిపించింది. దీంతో డ్రైవర్ షడన్‌గా బ్రేక్ వేశాడు. దీంతో లారీ అదుపుతప్పి పక్కనే ఉన్న పంట పొలాల్లో బోల్తా కొట్టింది. లారీ డ్రైవర్, క్లీనర్ కు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, వాహనదారులు డ్రైవర్, క్లీనర్‌ను లారీలోంచి బయటికి తీసి ప్రైవేటు వాహనంలో మార్కాపురం సర్వజన వైద్యశాలకు తరలించారు. మార్కాపురం గ్రామీణ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-దర్శి

ఆర్థిక ఇబ్బందులు తాళలేక సాగర్ కాలువలో దూకి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని కొత్త వెంకటాపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ మురళి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన జింకల హరిశ్చంద్రారెడ్డి(34) మంగళవారం ఇంటి నుంచి దర్శికి బైకుపై వస్తున్నాడు. సాగర్ పెద్ద కాలువ వద్దకు వచ్చే సరికి బైకును అక్కడ పెట్టి కాలువలో దూకాడు. హరిశ్చంద్రారెడ్డి మృతదేహం పవర్ ప్రాజెక్టు వద్ద బుధవారం లభ్యమయింది. మృతుడు పొదిలిలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో పని చేస్తున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పొన్నలూరు

పల్లెపండగతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు తెలిపారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మండలపరిధిలోని వెంకుపాలెం గ్రామంలో రూ.20 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్ల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివద్ధికి, యువత అభ్యున్నతికి, మహిళల సంక్షేమానికి కషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతిపల్లెలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి గ్రామాల అభివద్ధికి కూటమి ప్రభుత్వం కషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సుజాత, టిడిపి మండల ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, మాదాల ప్రసాద్, మాదాల కోటేశ్వరరావు, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె పండుగతో గ్రామాల్లో ప్రగతి

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ నరేంద్ర వర్మ

తూర్పుపాలెంలో శంకుస్థాపన చేస్తున్న అనగాని శివప్రసాద్

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామాల ప్రగతికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ నూతన అధ్యాయాన్ని సృష్టిస్తుందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మండలంలోని అప్పికట్ల, మర్రిపూడి గ్రామాల్లో బుధవారం పల్లె పండుగ అభివృద్ధి పనుల్లో భాగంగా సిసి రోడ్లకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ గ్రామాల రూపు రేఖలు మార్చేస్తుందని అన్నారు. కార్యక్రమాల్లో జనసేన ఇన్‌ఛార్జి నామన శివన్నారాయణ, డిఎల్డిఒ సువార్తమ్మ, ఎంపిడిఓ బాబురావు, పిఆర్ఎఈ మోహనరావు, సర్పంచ్ గుత్తికొండ రజిని, రాజేష్, ఇనగంటి గాంధీ, టిడిపి మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, రమేష్‌రెడ్డి, అంజిరెడ్డి, రోశిరెడ్డి, సుబ్బరాజు, శంకర్ రాజు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన జరుగుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు అమలు జరుగుతున్న పల్లె పండుగను మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. తూర్పు పాలెం, రాజోలు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన కన్వీనర్ మత్తి భాస్కరరావు, తెలుగుదేశం నాయకులు పూషడపు కుమారస్వామి, తాత ఏడుకొండలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : పల్లె పండుగలో భాగంగా మండలంలోని ఆళ్ళమూడి, పల్లెకోన, కోనేటిపురం, రాచూరు, సూరేపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఎంపిపి డివి లలిత కుమారి, ఎంపిడిఒ ఎస్వి రమణ, పిఓపిఆర్డి ఊహారాణి, సర్పంచులు రాంబాబు, రాజమ్మ, ప్రతాప్, కోటేశ్వరమ్మ, పిఆర్ ఎఈ రామచంద్ర రావు, ఇన్చార్జి కార్యదర్శి గోలి శ్రీనివాసరావు, వాకా శేషు బాబు, సాంబయ్య, గోవర్ధనగిరి నవీన్ పాల్గొన్నారు.

బల్లికురవ రూరల్ : మండలంలోని గుంటుపల్లి పంచాయతీలో ఎంపిడిఒ కుసుమ కుమారి, ఎంపిటిసి దూళిపాళ్ల శ్రావణి, పున్నారావు ఆధ్వర్యంలో పల్లె పండుగ బుధవారం నిర్వహించారు. కొత్తపాలెంలో రూ.20లక్షల నిధులతో మూడు సిమెంట్ రోడ్లు, ఒక గోకులం షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం సీనియర్ నాయకులు మలినీడి గోవిందరావు, ఎంపిటిసి దూళిపాల శ్రావణి, పున్నారావు, సర్పంచి మాదాల శివ నారాయణ, ఆదిశేషయ్య, చల్లగుండ్ల రామయ్య పాల్గొన్నారు.

వేటపాలెం : పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామంలో రూ.2లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఎంఎల్ఏ కొండయ్య బుధవారం శంకుస్థాపన చేశారు. సంక్రాంతిలోపు పనులు పూర్తిచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో సర్పంచులు బిక్షాటన చేశారని పేర్కొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న భట్టిప్రోలు ఎంపిడిఒ రమణ

ఎంఎల్ఎ కొండయ్యను కలిసిన నారాయణ

ఎంఎల్ఎ కొండయ్యతో మాట్లాడుతున్న సిపిఐ నారాయణ

ప్రజాశక్తి - చీరాల

సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ ఎన్ నారాయణ ఎంఎల్ఎ కొండయ్యను బుధవారం స్థానిక టిడిపి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శాసన సభ్యులుగా గెలుపొందడంపై శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గం ప్రజల మన్నలను పొందాలని సూచించారు. సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఉన్నారు.

దుర్గాదేవిని దర్శించుకున్న మధుసూదనరెడ్డి

ప్రజాశక్తి - కర్లపాలెం

దసరా ఉత్సవాల సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదనరెడ్డి దుర్గాదేవిని బుధవారం దర్శించుకున్నారు. మండలంలోని పెద గొల్లపాలెం గ్రామంలో దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా వైసిపి నాయకులతో కలసి ఆయన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యల్లావుల సురేష్ యాదవ్, దేగల రవిరెడ్డి, రాఘవరెడ్డి, గోవతోటి విజయ్, అజీమ్ ఖాన్ పాల్గొన్నారు.

సినిమా షూటింగ్‌కు సన్నాహాలు

ప్రజాశక్తి -నగరం

అస్తిపంజరాన్ని పరిశీలిస్తున్న దిలీప్ రాజా

నగరంలో సినిమా షఉటింగ్ నిర్వహించటానికి సన్నహాలు జరిగాయి. సినీ దర్శకుడు దిలీప్ రాజా బుధవారం నగరంలోని కొన్ని లోకేషన్లలో పర్యటించారు. స్థానిక శ్రీవెలగపూడి రామకృష్ణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణతో కలిసి జువాలజీ, బోటనీ ప్రయోగశాలలు, లైబ్రరీలను పరిశీలించారు. కళాశాల ఆవరణలో సినిమా చిత్రీకరణకు ఉపయోగపడే విభాగాలను పరిశీలించారు. కళాశాల యాజమాన్యం అనుమతి తీసుకున్న అనంతరం నవంబరు మూడో వారంలో షఉటింగ్ జరిగే తెదీలను తెలియజేస్తామని తెలిపారు. స్థానిక వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో విలేకరులతో మాట్లాడారు. హీరోయిన్ గుడికి వచ్చే సన్నివేశాన్ని ఇక్కడే చిత్రీకరిస్థామని చెప్పారు. ఈసినిమాకు సోషియో ఫాంటసీ ప్రధాన ఇతివృత్తమని తెలిపారు. అందుకే జన్మస్థలం మీదున్న మమకారంతో రేపల్లె నియోజకవర్గంలోని పెను మూడి, రేపల్లె, నగరం, నిజాంపట్నం లోకేషన్లలో సినిమా తీస్తున్నానని వివరించారు. గతంలో కుడా తాను హాస్యన టుడు 'ఆలి' కథానాయకుడిగా 'పండుగాడి ఫోటో స్టూడి యో' చిత్రాన్ని పెనుమూడిలో చిత్రీకరించినట్లు తెలిపారు. నిజాంపట్నం హర్బర్ వద్ద హీరో, హీరోయిన్ మాంటేజెస్ షఉట్‌లు తీస్తానని చెప్పారు. మిలటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ సతీమణి మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

చింతా శ్రీదేవి (56)

మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి చింతా రామారావు సతీమణి శ్రీదేవి (56) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ చింతల పేరయ్య, రామారావు నివాసానికి వెళ్లి పరామర్శించి సానుభూతి తెలిపారు.

ప్రజ్ఞ హార్ట్ సెంటర్ ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజ్ఞ హార్ట్ సెంటర్ ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఉడ్ నగర్లో ప్రఖ్యాత గుండె వైద్య నిపుణులు డాక్టర్ పృథ్వి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన హార్ట్ సెంటర్‌ను ఎంఎల్ఎ కొండయ్య బుధవారం ప్రారంభించారు. గుండె పరీక్షలకు గుంటూరు, విజయవాడ వంటి దూర ప్రాంతాలకు వెళ్ళకుండా చీరాల ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా జిల్లాలో తొలిసారిగా క్యాత్ లాబ్ కార్డియాక్ ఐసియును డాక్టర్ శ్రీనివాసరావు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. పివి ప్రజ్ఞ హాస్పటల్స్ ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. మంచి వైద్యసేవలు అందించాలని ఎంఎల్ఎ కొండయ్య సూచించారు. డాక్టర్ పృథ్వి శ్రీనివాసరావు మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన మొదటి మూడు గంటల సమయాన్ని గోల్డెన్ అవర్స్ అంటారని అన్నారు. ఎవరికైనా గుండెపోటు వస్తే విజయవాడ, గుంటూరు వంటి పట్టణాలకు వెళ్లే సమయంలో సరైన వైద్యం అందక దుర్ఘటనలు జరుగు తున్నాయని అన్నారు. అటువంటి పరిస్థితి ఇకమీదట లేకుండా సరైన సమయంలో మంచి వైద్యం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో షుగర్ వ్యాధి, హార్మోన్ నిపుణులు డాక్టర్ బి మంజువాణి పాల్గొన్నారు.

గుండె పరీక్షల పరికరలను వివరిస్తున్న డాక్టర్ శ్రీనివాస్

నీట మునిగిన ఇళ్ల పరిశీలన

ప్రజాశక్తి - చీరాల

వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ అబ్దుల్ కలాం కాలనీలో నీట మునిగిన ఇళ్ల పరిసరాలను తెలుగుదేశం అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ బుధవారం పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పరిసరాలు శుభ్రం చేయిస్తానని చెప్పారు. వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తామని అన్నారు. మగ్గం గుంటల్లో నీళ్లు చేరి పడుగులు నష్టపోయి పనికోల్పోయిన చేనేత కార్మికునికి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలాం కాలనీ పరిశీలిస్తున్న ఎం మహేంద్రనాద్

వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పరిశీలిస్తున్న ఎంఎల్ఎ ఏలూరి

అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

చిన్నగంజాం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను ఎంఎల్ఎ ఏలూరి సాంబశివ రావు బుధవారం పరిశీలించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్దగంజాం పల్లిపా లెంలో వరద ఉధృతి పెరిగింది. దీంతో గ్రామంలోని ఇంళ్లలోకి నీరు చేరింది. ఎగువ ప్రాంతాల్లో వరద నీరు ఉధృత్తి పెరగడంతో బకింగ్ హామ్ కాలువ, నాగన్న వాగు చప్టా, కొంగల వాగు చప్టాలు పొంగి పొర్లు తున్నాయి. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆయా వాగులను, నీట మునిగిన పంటల ను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి పంటల పరిస్థి తి అడిగి తెలుసుకున్నారు. అధికార యంత్రాంగం అప్ర మత్తంగా ఉండాలని ఆదేశించారు. స్థానికులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిం చారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ చేయించాలని సూచించారు. ఆయన వెంట తహాశీల్దారు జె ప్రభాకర రావు, ఎంపిడిఒ శ్రీనివాసమూర్తి, తెలుగుదేశం మండల అధ్యక్షుడు పొద వీరయ్య, ఆజాద్, అనోది సుబ్బారెడ్డి, కృష్ణ, వెంకటేశ్వర్లు, బాబు, నాగరాజు పాల్గొన్నారు.

సమస్యల వింటున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

భీమవరం గ్రామాన్ని సందర్శించిన ఏలూరి

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని భీమవరం గ్రామాన్ని శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావు బుధవారం సందర్శించారు. చిన్నగంజాం మండలం సోపిరాల, పువ్వులపాలెం గ్రామాలకు చెందిన పల్లె పండుగకు హాజరై తిరిగి వెళు తూ భీమవరం గ్రామం వచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను గ్రామస్తులు విన్నవించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వర్షం పడుతున్నప్పటికీ కార్యకర్తలతో కలిసి గ్రామంలో సంచరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్ వైజర్

మునగ ఆకు ప్రాధాన్యతపై అవగాహన

ప్రజాశక్తి - సంతమాగులూరు

సూక్ష్మ పోషకాలు ఉన్న మునగ ఆకును ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యం దాగి ఉందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుష్మా తెలిపారు. మండలంలోని గురిజేపల్లి గ్రామంలో ఎస్సీ, పంచాయతీ ఆఫీస్ అంగన్‌వాడి కేంద్రం నందు రెండవ కమ్యూనిటీ బేసిక్ ఈవెంట్ బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా అంగన్‌వాడి కేంద్రాల్లోని లబ్ధిదారులు, గ్రామస్తులకు ఆకుకూరలపై అవగాహన కల్పించారు. మునగాకుతో చేసుకునే వంటలు గురించి అవగాహన కల్పించారు. మునగాకును పొడి రూపంలో తీసుకోవడం బాగా ప్రయెజనమని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జయమ్మ, శ్రీదేవి, ప్రభావతి పాల్గొన్నారు.

జోరు వాన.. పొంగిన వాగులు..

- స్తంభించిన రాకపోకలు
- నీట మునిగిన పంటలు
- తీరంలో ఎగసి పడుతున్న అలలు
- చెరువులను తలపిస్తున్న పొలాలు

పొంగి ప్రవహిస్తున్న హనుమాపురం వాగు (నాగులుప్పలపాడు)

కొండపి మండలం పెరిదేపి వద్ద రహదారిపై ప్రవహిస్తున్న నీరు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

తుఫాను ప్రభావంతో బుధవారం కూడా వర్షం పడింది. దీంతో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. చెరువు, వాగు కట్టలు తెగడంతో పొలాల్లోకి నీరు చేరింది. మండలంలోని నిడమానూరు, హనుమాపురం మధ్య ఉన్న హనుమాపురం వాగు, కొత్తకోట తిమ్మనపాలెం మధ్య ఉన్న కొత్తకోట వాగు పొంగి ప్రవహించాయి. మాచవరం సమీపంలో ఉన్న దండావాళ్ళ వాగు కట్టతెగడంతో నీరుంతా పొలాల్లోకి చేరింది. చదలవాడలోని రామన్నచెరువు కట్టతెగి 216 జాతీయ రహదారిపై ఐదు అడుగుల మేర నీరు ప్రవహించింది. మిర్చి, మినుము, కూరగాయలు, వరి పంట నీట మునిగాయి.

కొత్తపట్నం : అల్పపీడనం ప్రభావంతో కొత్తపట్నం పల్లెపాలెం వద్ద సముద్రంలో అలలు పెద్ద ఎత్తున ఎగసి పడుతున్నాయి. సముద్రంలోని నీరు 15 మీటర్ల మేర ముందుకు కొచ్చింది. మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు చంద్రశేఖర్ రెడ్డి. ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ ప్రసన్న, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ నాయుడు మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటికంచారు. స్థానిక అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సంకువానిగుంట వద్ద ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుండతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. తహశీల్దారు మధుసూదన్‌రావు, ఎస్ఐ సుధాకర్ వాగును పరిశీలించి అటు వైపు వాహనాలు వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. కొత్తపట్నంలోని గంగమ్మ గుడి ఎదురుగా ఉన్న ఎస్‌టిల ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు.

శింగరాయకొండ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో శింగరాయకొండలో వర్షం దంచికొడుతుంది. బుధవారం తెల్లవారుజాము నుంచి వరకూ రాత్రి సమయం వరకూ ఎడతెరిపి లేకుండా వర్షం పడింది. దీంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్ఎస్ పాఠశాలలోకి వర్షపు నీరు భారీగా చేరాయి. ఆర్‌టిసి బస్టాండ్ వర్షపు నీటితో చెరువులా తయారైంది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. పాకల సముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మత్స్యకారులు వేట నిలిపి వేశారు. పాలేరు బిట్రగుంట ఛానల్‌కు నీరు ఉదతంగా రావడంతో పాకల, ఊళ్ళపాలెం, బింగినపల్లి, సోమరాజుపల్లి, కె.బిట్రగుంట చెరువులకు నీరు చేరాయి. పాకల, ఊళ్ళపాలెం, బింగినపల్లి గ్రామాల చెందిన మాగాణి భూముల్లో వర్షపు నీరు చేరింది.

కొత్తపట్నం పల్లెపాలెం వద్ద తీరంలో పర్యటిస్తున్న అధికారులు

కొండపి : తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని అట్లేరు, ముసి , కోయవాగులు, పెరిదేపి ,చోడవరం గ్రామాలలో రహదారులు పొంగి పొర్లుతున్నాయి. దీంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనకర్లపూడి గ్రామానికి దక్షిణంగా ఉన్న అట్లేరు, ఉత్తరంగా ఉన్న మూసి వాగు ఉధతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో కొండేపి- ఒంగోలు రహదారిలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చినకండ్లగుంట- తాటాకులపాలెం గ్రామాల మధ్య ఉన్న కోయలవాగు ఉధృతంగా ప్రవహిస్తుండంతో కొండపి నుంచి పొదిలి నుంచి వచ్చే వాహనాలు నిలిచి పోయాయి. చోడవరం, పెరిదేపి రహదారులపై వరద పొంగి పొర్లడంతో రాకపోకలు నిలిచి పోయాయి. కొండపి మండలం కె.ఉప్పలపాడు- టంగుటూరు మండలం యం.నిడమనూరు గ్రామాల మధ్య ఉన్న ముసివాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. పైడిపాడు అగ్రహారం-నర్సింగోలు మధ్య వాగు పొంగడంతో కందుకూరు నుంచి కొండపికి వచ్చే వాహనాలకు అధికారులు నిలిపి వేశారు. అనకర్లపూడి -మద్దులూరు మధ్య ముసి నది పొంగి ప్రవహిస్తునందున అక్కడ వాహనాల రాకపోకలు నిలుపుదల చేశారు. తహశీల్దారు మురళి, కొండపి ఎస్ఐ ప్రేమకుమార్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పొంగిన వాగులు, వంకల వద్ద పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు.

టంగుటూరు : గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మండల పరిధిలోని పలు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఆలకూరపాడు-మడనూరు గ్రామాల మధ్య ఉన్న నున్న నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆలకూరపాడులో సాయిబాబా గుడి వద్ద ఉన్న వాగు ఉధృతంగా ప్రవహించడంతో టంగుటూరు- ఆలకూరపాడు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. టంగుటూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు పొంగిన వాగులను పరిశీలించారు. అక్కడ రాకపోకలు సాగించకుండా పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

పొంగి ప్రవహిస్తున్న వాగు (టంగుటూరు)

శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి చేరిన వర్షపు నీరు

శింగరాయకొండ మండలం పాకలలో పొలాల్లోకి చేరిన నీరు

చెరువుకు గండిపడిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

రామన్న చెరువుకు గండి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని చెరువుల్లోకి నీరు చేరింది. ఈ క్రమంలో చదలవాడలోని రామన్నచెరువుకు బుధవారం గండి పడింది. దీంతో 216 జాతీయ రహదారిపై ఐదు అడుగుల ఎత్తున వరద నీరు ప్రవహించింది. జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా చదలవాడ గ్రామాన్ని సందర్శించారు. ముంపుకు గురైన ఒంగోలు- చీరాల జాతీయ రహదారిని పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన చెరువుకు గండి పడిన చోట ఇసుక బస్తాలతో నింపి చెరువు నీరు రహదారి పైకి రాకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖ, ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చెరువు ఆక్రమణకు గురైందని,చెరువుకట్టను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, భారీ వర్షాలు పడిన ప్రతిసారి ఇదే సమస్య వస్తున్నదని, శాశ్వత పరిష్కారం చూపాలని సర్పంచి వరప్రసాదు ,గ్రామస్తులు కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా వరదనీరు ఎస్‌టి కాలనీని ముంచెత్తుందని తెలిపారు. దీతో స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్, పంచాయతీ రాజ్‌శాఖ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతంలో ఎస్‌టి కాలనీ వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టరు వెంట ఒంగోలు ఆర్‌డిఓ లక్ష్మి ప్రసన్న, ఎంపిడిఓ వై.మహలక్ష్మి, ఎస్‌పి దామోదర్, తహశీల్దారు కె. ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

శిద్దా సుధీర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-చీమకుర్తి

ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ , టిటిడి బోర్డు మాజీ డైరెక్టర్ శిద్దా సుధీర్ కుమార్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఎ.గిరిబాబు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత తాళ్ళూరు మండలం గుంటిగంగలోని తేజా వృద్ధాశ్రయంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వృద్ధులకు అన్నదానం చేశారు. అనంతరం చీమకుర్తి మండల పరిధిలోని పాటిమీదపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాలలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. బధిర విద్యార్థులకు అన్నదానం చేశారు. స్థానిక గంగా గిరిజనకాలనీలో 200 మంది గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ గిరిబాబు, టిడిపి జిల్లా నాయకుడు కాట్రగడ్డరమణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ కౌత్రపు రాఘవరావు,వైస్ చైర్మన్ కందిమళ్ళ గంగాధరరావు, యువనాయకులు బొమ్మిశెట్టి రవికిరణ్‌కుమార్, గ్రంధి శ్రీహరి, నూకల సురేంద్ర,చల్లగండ్ల హనుమంతరావు, మండవ ట్రాన్స్‌పోర్టు అధినేతలు మండవ శ్రీను, మండవ గోపి, గ్రానైట్ వ్యాపారులు అశోక్, జనని నల్లూరి సత్యనారాయణ, వెంకటరావు,మధు పాల్గొన్నారు.

సిపిఎం సభ్యుడు సోమయ్య మృతి

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం కండ్లగుంట గ్రామానికి చెందిన సిపిఎం సభ్యుడు కాకాని సోమయ్య అనారోగ్యంతో బుధవారం మతి చెందాడు. ఈవిషయం గురించి తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు సోమయ్య మతదేహన్ని సందర్శించారు. సిపిఎం జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు సోమయ్య మతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు సోమయ్య 1978లో పార్టీ సభ్యుడిగా చేరినట్లు తెలిపారు. గ్రామంలో కూలీపోరాటాలు, భూ సమస్యలు పేదలకు ఇంటి స్థలాలకోసం సోమయ్య పోరాడినట్లు తెలిపారు. సోమయ్య మతి పార్టీకి తీరని లోటని, కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు నివాళులర్పించిన వారిలో సిపిఎం కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య , సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె. జయంతిబాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కె.మాబు, మండల కార్యదర్శి టి.శ్రీకాంత్, నాయకులు జి. బసవ పున్నయ్య, కాకాని సుబ్బారావు, యు.వెంకటేశ్వర్లు, సురేష్, కె.శ్రీను, ఇజ్రాయిల్ , భాస్కర్ తదితరులు ఉన్నారు.

సోమయ్య (ఫైల్)

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

రైతులకు ఉద్యానవన శాఖ ప్రోత్సాహం

మాట్లాడుతున్న అద్దంకి ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి

రైతులతో మాట్లాడుతున్న జిల్లా అధికారి వై రామకృష్ణ

ప్రజాశక్తి - అద్దంకి

పూలు, కూరగాయల సాగు రైతులకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి తెలిపారు. మండలంలోని నాగులపాడు, వేలమూరిపాడు గ్రామాల్లో సోమవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కూరగాయలు సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.8వేలు, పూల సాగు చేయు రైతులకు ఎకరాకు రూ.6200 ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ పంట సామాజిక తనిఖీ, గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ గోపనబోయిన అంజయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు అనూష పాల్గొన్నారు.

పంగులూరు : గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నష్టపోయిన మినుము రైతులందరికీ నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వై రామకృష్ణ అన్నారు. మండలంలోని కొండమూరు, రేణింగవరం గ్రామాల్లో వర్షానికి దెబ్బతిన్న మినుము పొలాలను ఆయన బుధవారం పరిశీలించారు. కొండమూరులో పంట నమోదు చేసిన రైతుల వివరాలను చదివి వినిపించారు. మార్టూరు ఎడిఎ కెవి శ్రీనివాసరావు, కొండమూరు సర్పంచ్ బండి శివలక్ష్మి, నాయకులు నాలి అంజయ్య, శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి, శ్రీనివాసరావు, రైతు సేవ కేంద్రం దినేష్, శివాని, పృథ్వి, ఫిలిప్స్ పాల్గొన్నారు.

నగరం : మండలంలోని అల్లపర్రు, మంత్రి పాలెం పంచాయతీల్లో బుధవారం పొలం నిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఎఒ వి రమేష్ బాబు మాట్లాడుతు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, వ్యవసాయ అనుబంధ శాఖలతో కలిపి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కె నాగ శ్రీనివాసరావు, విఎఎ ఎం పూజ, ఎం ప్రియాంక పాల్గొన్నారు.

వేమూరు : మండలంలో అబ్బానగూడవల్లి, వరహాపురం గ్రామ్మాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఎఒ చందవోలు సునీత మాట్లాడుతూ అధిక ఎరువులు, అధిక పురుగు మందులు వాడడం వలన జరిగే నష్టాలు వివరించారు. సేంద్రియ వ్యవసాయం వలన కలిగే లాబాలు తెలిపారు. సమగ్ర పోషక యజమాన్య పద్ధతులు వివరించారు. పురుగు మందులు పిచికారి చేసే సమయంలో జాగర్తలు వివరించారు.

మార్టూరు : ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మినుము పంటలను జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ, మార్టూరు ఎడిఎ కెవి శ్రీనివాసరావు, ఎఒ వి కిరణ్ కుమార్‌తో కలిసి మండలంలోని బొల్లాపల్లి, తాటివారి పాలెం గ్రామాల్లో బుధవారం వర్షానికి తడిసిన మినుము పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వై రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో వెయ్యి ఎకరాలు మినుము పంట సాగు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బొల్లాపల్లి, తాటివారిపాలెం గ్రామాల రైతులు, వ్యవసాయ సిబ్బంది మౌలాలి, చైతన్య పాల్గొన్నారు.

కొల్లూరు : ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు లంక గ్రామాల్లో మినుముకు ముందుగా రైతులు జాగ్రత్తలు పాటించినట్లయితే పంట దెబ్బ తినకుండా కాపాడుకోవచ్చని ఎఒ ఆర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ముందుగా పొలంలో అధికంగా నిల్వ ఉన్న నీటిని బయటకు పంపించాలని తెలిపారు. లద్దె పురుగు నివారణకు 10కిలోల తవుడు రెండు కిలోలు బెల్లం, అర లీటరు మోనో క్రోటో పాస్ మందును తవుడు బెల్లంతో కలిపి సాయంత్రం వేళ చిన్న చిన్న ఉండలు పొలంలో చల్లినట్లయితే సమర్థవంతంగా లద్దె పురుగు నివారించవచ్చని తెలిపారు.

కారంచేడు : మండలంలోని కారంచేడు, కుంకలమర్రు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పర్చూరు ఎడిఎ మోహనరావు మాట్లాడుతూ వరి పంటలో కలుపు మందులు సకాలంలో చల్లుకోవాలని చెప్పారు. శనగ వేసే రైతులు ముందుగా విత్తన శుద్ధి ఎవర్ గోల్డ్ 100 మిల్లి లీటర్లు ఒక ఎకరాకు పిచికారీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఒ కె సుధీర్ బాబు, టెక్నికల్ ఎఒ సరితా, విఎఎ జ్యోతి, భవాని, లలిత, షఫీయా బేగం, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మోహనరావు, శిరీష, రైతులు రావి శేషయ్య పాల్గొన్నారు.

మేదరమెట్ల : మండలంలోని రాచపూడిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎఒ పి శ్రీనివాసరావు రైతులతో మాట్లాడారు. అధిక వర్షాల వల్ల మిరప, మినుము, పొగాకు పొలాల్లో నీరు నిల్వ లేకుండా బయటికి పంపించాలని తెలిపారు. భూమి ఆరిన తరువాత ఇంటర్ వ్యవసాయం అవసరం అన్నారు. యూరియా, పొటాషియం పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎఒ సుకన్య, రామాంజనేయులు పాల్గొన్నారు.

పర్చూరు : ఇనగళ్లు, దేవరపల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ పంట నమోదు చేసుకోవాలని ఎడిఎ మోహనరావు సూచించారు. శనగ పంటలో ఎండు తెగులు నిర్మూలనకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఒ ఎన్ మేరమ్మ, విఎఎ మెహరున్నిసా, ఝాన్సీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నగరం ఎఒ వి రమేష్‌బాబు

కారంచేడులో రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ మోహనరావు

పరిశీలిస్తున్న మార్టూరు ఎడిఎ కెవి శ్రీనివాసరావు

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

రంగా విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఇంకొల్లు

వంగవీటి రంగా విగ్రహ నిర్మాణానికి చినగంజాం మండలం సోపిరాల సెంటర్లో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివ రావు బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న బస్టాండుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగా కుమారుడు రాధా తనకు మంచి ఆప్త మిత్రుడన్నారు. ఆయన తండ్రి విగ్రహ ఏర్పాటు శంకుస్థాపన తన చేతుల మీద జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఏళ్ల గడుస్తున్న రంగా ప్రజల్లో స్థిరస్థాయిగా నిలిచారన్నారు. పేదల జీవితాల్లో వెలుగు నింపాలనే లక్ష్యం గొప్పదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ టిఎస్ఆర్ ఆంజనేయులు, రామ సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్షులు పోద వీరయ్య, జనసేన ఇన్చార్జి విజయ్ కుమార్, చిన్నా, రాఘవయ్య, పర్వతరెడ్డి సత్యం, నరహరి శ్రీనివాసరావు, జయరావు, యేసు నారాయణ, సారథి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హెచ్ఎం ఇనకొల్లు పోలీసురావు

ఆహార పదార్థాల వృథాను తగ్గించండి

ప్రజాశక్తి - కర్లపాలెం

ఆహార పదార్థాల వృథాను తగ్గించాలని స్థానిక పాఠశాల హెచ్ఎం ఇనకొల్లు పోలీసురావు అన్నారు. స్థానిక పాఠశాల్లో ప్రపంచ ఆహార దినోత్సవం బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు ఆహార పదార్థాల ప్రాముఖ్యత వివరించారు. మనం తినే అన్నం చేతికి రావడానికి రైతులు సుమారు 150 నుంచి 180 రోజులు కష్టపడాల్సి వస్తుందని అన్నారు. అలాంటి అన్నాన్ని వృధా చేయరాదని సూచించారు. హెచ్ఎం ఎం ఇందుమతి, డి లీలాప్రసన్న పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

15న గుంటూరు బిఆర్ స్టేడియం నందు జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఫెన్సింగ్ పోటీల్లో చెరువు జమ్ములపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు ఎ మణికంఠ, కె విజయ్, 9వ తరగతి విద్యార్థి సిహెచ్ శివ మణికంఠ జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి అండర్ 17పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 19నుండి 21 మధ్య నంద్యాలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల హెచ్ఎం వివి కృష్ణారావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు బోయిన వీరచంద్ర అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయిన వెంకటేశ్వరమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ బోయిన నాగరాజు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ

ప్రజాశక్తి - పర్చూరు

గతంలో పర్చూరు కేంద్రంగా ఏర్పడిన ముస్లిం వెల్ఫేర్ సొసైటీ కుల, మతాలకు అతీతంగా పనిచేస్తుందని మైనార్టీ వెల్ఫేర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మీరసా బాబు అన్నారు. సొసైటీకి సంభందించిన బ్యానర్, కరపత్రం, లోగోలను వివిధ మతాలకు చెందిన వారిచే బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సొసైటీ అందరి కోసం పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కుప్పుస్వామి చౌదరి, వి అబ్రహం, ఎన్ కిషోర్, షేక్ గౌస్ బాబు, మాబుల్లా పాల్గొన్నారు.

వరద నీటి ప్రవాహాన్ని దాటొద్దు..

- ప్రమాదాలకు గురికావద్దు ం- అక్రమ మద్యం విక్రయాల కట్టడికి చర్యలు - ఎస్పీ తుషార్‌డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వరద నీటి ప్రవాహాలను దాటే ప్రయత్నం చేసి ప్రమాదాలకు గురికావద్దని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చిన్నగంజాం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, క్రైమ్ రికార్డులను తనిఖీ చేశారు. వరద పరిస్థితుల గురించి ఆరా తీశారు. వరద నీటి ప్రవాహంతో పొంగి పొర్లుతున్న బ్రిడ్జిలు, కల్వర్టులు, రోడ్డు మార్గాల గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. వరద నీరు బ్రిడ్జిలు, కల్వర్టులు, రోడ్ల పై నుండి ప్రవహిస్తుంటే ప్రజలు వాటిని దాటి వెళ్ళకుండా తగిన చర్యలు తీసుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మద్యం అక్రమ రవాణా, విక్రయాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వేగవంతంగా దర్యాప్తు నిర్వహించి కేసుల పెండెన్సీని తగ్గించాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి, ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి వివరించి వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు.

లోతట్టు ప్రాంతాల్లోని అప్రమత్తంగా ఉండాలి

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గత రెండు రోజుల నుండి జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని ఎస్పీ తెలిపారు. కొన్ని చోట్ల వరద నీరు కల్వర్టులు, బ్రిడ్జిలు, రోడ్ల పై నుండి ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయన్నారు. ఆ ప్రదేశాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రజలు ఎవ్వరు అధైర్య పడవద్దని, ఏదైనా సమస్య ఎదురైతే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ 100, 112 నంబర్లకు కాల్ చేసి తెలపాలన్నారు. ప్రజలకు అండగా సహాయ సహకారాలు అందించడానికి జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఈ తనిఖీ లో ఇంకొల్లు సిఐ వై.వి.రమణయ్య, చిన్నగంజాం ఎస్.ఐ ఎస్.రమేష్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో ఎస్పీ తుషార్‌డూడి

ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు

సత్వరమే న్యాయం చేయాలి..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులైన వారికి సత్వరమే న్యాయం చేయాలని సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం జిల్లా స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఎస్సీ, ఎస్టీలకు జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు తప్పనిసరిగా మంజూరు చేయాలని తెలిపారు. చట్టం కింద నమోదైన కేసుల దర్యాప్తు వేగంగా కొనసాగించాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో 86 కేసులు నమోదయ్యాయన్నారు. ఇప్పటివరకు 68 కేసులలో బాధితులకు రూ.33లక్షలను పరిహారం కింద నగదు పంపిణీ చేశామన్నారు. బాధితులకు మేలు చేయడానికే చట్టాలు ఉన్నాయని చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య తెలిపారు. బాధితులకు సత్వరమే పరిష్కార మార్గం చూపకపోవడంతో అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మానవతా దకృథం కలిగి చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. సత్వరమే న్యాయం చేయాలని కమిటీ సభ్యులు కట్టా శ్రీనివాసరావు, జి రాజారావు, పి ప్రసాద్ రావు, టి సురేష్, జి నాగమణి కోరారు. కేసులను తక్షణమే దర్యాప్తు చేసి మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ ఓ సిహెచ్ సత్తిబాబు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజాదెబోరా, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, డిఎస్పిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

పోలీసుల తీరుపై డాక్టర్ పాలేటి ఆరోపణలు

ప్రజాశక్తి - చీరాల

డాక్టర్ పాలేటి రామారావు

పాపాయిపాలెం గ్రామానికి చెందిన పులి శ్రీనివాసరావు మృతి పట్ల మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు అనుమానాలు వ్యక్తం చేశారు. గిట్టని వ్యక్తులు హత్య చేసి ఉంటారని ఆరోపించారు. అతని మృతి విషయంలో పోలీసులు రోడ్డు ప్రమాదంగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. తన వైద్యశాల్లో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసుల విచారణ తీరుపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ నెల 13న వాడరేవు రోడ్డులోని పెట్రోల్ బంకు సమీపంలో రహదారి నిర్మాణపు నీటి కుంటలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పులి శ్రీను ఘటనపై ఎలాంటి విచారణ చేయకుండానే రోడ్డు ప్రమాదం అని పోలీసులు ఎలా చెబుతారని ప్రశ్నించారు. మృతదేహాన్ని నీటి కుంటలో నుంచి బయటకు తీయకముందే రోడ్డు ప్రమాదమని పోలీసులు ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. మృతుని తలపై గొడ్డలి వేటు కనిపిస్తుందని అన్నారు. కుడి కన్ను క్రింద లోతైన గాయం కనిపిస్తుందని అన్నారు. మృతదేహాన్ని బయటకు తీసిన వెంటనే పోస్ట్ మార్టంకు తీసుకెళ్ళాలని పోలీసులు హడావుడి చేయటం అనుమానాలు కలిగించాయని అన్నారు. రోడ్డు ప్రమాదమైతే మృతుని ద్విచక్ర వాహనం న్యూట్రల్ చేసి ఎలా ఉంటుందని? తాళం ఎలా ఆఫ్‌లో ఉంటుందని? నీటిలో మృతునిపైన బైక్ ఎలా పడి ఉంటుందనే ప్రశ్నలు వ్యక్తం చేశారు. ఎవరిని రక్షించేందుకు పోలీసులు ఇన్ని అబద్దాలు ఆడుతున్నారో చెప్పాలని అన్నారు. పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కేసు విచారణ చేయాలని కోరారు. వేటపాలెం మండలం బచ్చుల వారిపాలెంలో 8నెలల క్రితం 14ఎకరాల ఇసుక దిబ్బలున్న పొలం మృతుడు శ్రీనివాసరావు కొనుగోలు చేశారని డాక్టర్ పాలేటి రామారావు అన్నారు. ఆ స్థలం రిజిస్ట్రేషన్ ఇంకా కాలేదన్నారు. అదే భూమిని గతంలో కొనుగోలు చేసిన వ్యక్తి మృతి చెందాడని అన్నారు. శ్రీను ఇసుక వ్యాపారం చేస్తూ ఉండడంతో ఇసుకతోలే క్రమంలో ఇతర వ్యాపారులతో వివాదాలు ఉన్నట్లు తెలిసిందని అన్నారు. రాజకీయంగా ఎదుగుతూ సర్పంచిగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నాడని అన్నారు. ఇలా అనేక రకాలుగా గిట్టని వారు ఉద్దేశ్య పూర్వకంగానే హత్య చేసి రోడ్డు ప్రమాదంగా మార్చారని ఆరోపించారు. హత్యకు కారణాలు తేల్చాలని పోలీసులను కోరారు.

సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

మాట్లాడుతున్న పంగులూరు ఎంపిడిఒ స్వరూపరాణి

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని ముప్పవరం, జాగర్లమూడి వారిపాలెం, కొండమూరు గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులకు ఎంపిడిఒ స్వరూపరాణి బుధవారం శంకుస్థాపన చేశారు. పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని కోరారు. ముప్పవరంలో జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో ఇప్పటివరకు రూ.1.29కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించామని అన్నారు. ఇప్పుడు పల్లె పండుగ ద్వారా రూ.20 లక్షల వ్యయంతో రెండు సిమెంట్ రోడ్లు, రూ.2.30లక్షలతో ఒక గోశాల నిర్మిస్తున్నట్లు చెప్పారు. జాగర్లమూడి వారిపాలెంలో రూ.10లక్షల వ్యయంతో ఒక సిమెంట్ రోడ్డు, కొండమూరులో రూ.10లక్షలతో ఒక సిమెంట్ రోడ్డు, రూ.2.30లక్షలతో ఒక గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌతు సాంబశివరావు, ఈఓఆర్డి సుమంత్, పంచాయతీ సెక్రెటరీ జానీ బేగం, పంచాయతీరాజ్ ఎఇ గడ్డం హనుమంతరావు, ఎపిఒ సంతోషమ్మ, తెలుగుదేశం నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, అల్లంనేని బ్రహ్మానందస్వామి, తెలుగుదేశం ముప్పవరం అధ్యక్షుడు వీరాంజనేయులు, దాసరి హనుమంతరావు గౌడ్, దాసరి అనవయమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని యనమదల, చింతపల్లిపాడు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రెండు గ్రామాల్లో రూ.1.37కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జావేద్ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పథకాలు ఉపయోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడమే పల్లె పండుగ లక్ష్యమని అన్నారు. రూ.55లక్షల విలువైన సిసి రోడ్లు, మూడు గోకులాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు దొడ్డా వీర భద్రయ్య, దొడ్డా అప్పారావు, ఎపిఒ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి రాణి పాల్గొన్నారు.

రేపల్లె : గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వ పాలన సాగిస్తుందని ఎంపిడిఒ ఎం శోభారాణి అన్నారు. పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పెనుమూడి, చెన్నుపల్లివారిపాలెం, కామరాజుగడ్డ నార్త్ గ్రామాల్లో సీసీరోడ్లు, బోర్లు వంటి అభివృద్ధి పనులకు బుధవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పెనుమూడి సర్పంచ్ దారం విజయ్, చెన్నుపల్లివారిపాలెం సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య, కామరామరాజు గడ్డ నార్త్ సర్పంచ్ ఉయ్యూరు లక్ష్మీపార్వతి, చెన్నుపల్లి నాగమల్లేశ్వరరావు, నీలం ప్రసాద్, ముత్తిరెడ్డి నవీన్, తెలుగుదేశం పార్లమెంటరీ లీగల్ సెల్ కార్యదర్శి ఉప్పాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న రేపల్లె ఎంపిడిఒ ఎం శోభారాణి

కాంగ్రెస్ నాయకులు వరదారెడ్డి మృతి

ప్రజాశక్తి - పంగులూరు

వరదారెడ్డి (ఫైల్)

మండలంలోని కోటపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాలకేంద్రం మాజీ అధ్యక్షుడు పులిఖండం వరదారెడ్డి (80) అనారోగ్యంతో స్వగ్రామమైన కోటపాడులో బుధవారం మృతి చెందారు. 1995లో కోటపాడు పాల కేంద్రం అధ్యక్షులుగా, 1999లో నీటి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయన మృతదేహాన్ని మాజీ శాసన సభ్యుడు బాచిన చెంచు గరటయ్య, స్వయంపు హనుమంతరావు, ఇమ్మడిశెట్టి సుబ్బారావు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఎర్రం గోపాలరెడ్డి, బ్రహ్మారెడ్డి ఉన్నారు.

18 నుండి రెవెన్యూ గ్రామసభలు

ప్రజాశక్తి - మార్టూరు

మండలంలో గతంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18నుండి నవంబర్ 2వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు ప్రశాంతి బుధవారం తెలిపారు. 18న వరపర్ల, 22, 23 తేదీల్లో కోలలపూడి, 24, 25 తేదీల్లో ద్రోణాదుల, 29న జొన్నతాళి, 30న బొల్లాపల్లి, నవంబర్ 1, 2 తేదీల్లో మార్టూరులో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నివాళులర్పించిన ఎంఎల్ఎ నక్కా ఆనందబాబు

మద్దాలకు ఆనందబాబు పరామర్శ

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తురకపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త మద్దాల శ్యామ్ బాబు అనారోగ్య కారణంగా బుధవారం మృతి చెందారు. ఆయన మృత దేహాన్ని ఎంఎల్ఎ నక్క ఆనందబాబు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో తోకలవానిపాలెం సర్పంచ్ టి కృష్ణమోహన్, తెలుగుదేశం అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ ఉన్నారు.

దుకాణాలు ఏర్పాట్లపై పరిశీలిస్తున్న అధికారులు

నిబంధనలకు మేరకే బాణాసంచా దుకాణాలు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బాణాసంచా దుకాణాలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి అధికారులకు సూచించారు. స్థానిక మున్సిపల్ హైస్కూలు క్రీడా మైదానంలో బాణాసంచా దుకాణాల ఏర్పాట్లపై అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. బాణాసంచా కొనుగోలుకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణ, అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు, అగ్నిమాపక అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వరరావు, టిపిఒ ఎస్ మల్లిఖార్జునరావు, పట్టణ సర్వేయర్ డి మాధవి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కారంచేడు

ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పి వెంకట్రావు అన్నారు. మండలంలోని దగ్గుబాడులో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇటీవల సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. పరిచయం లేని వ్యక్తులు చేసే వీడియో కాల్స్, వీడియో మెసేజ్‌పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ప్రధానమైన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై వివరించారు.

నవంబర్ 6 వరకు పట్టభద్రుల ఓటర్ల నమోదు

ప్రజాశక్తి - రేపల్లె

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఓటర్ల నమోదును యువత సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నాయకులు వీరవల్లి శివరామకృష్ణ కోరారు. పట్టభద్రుల ఎంఎల్సి ఓటర్ల నమోదుకు ఫారం18 నింపాల్సి ఉంటుందని తెలిపారు. ఓటు హక్కు నమోదు చేసుకునే అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్టు ఫొటో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల తెలుగుదేశం బలపచ్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో వివిధ రాష్ట్రాల్లో నివాసం ఉంటున్న హైదరాబాదు, వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న అభ్యర్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఓటర్ల నమోదుకు నవంబర్ 6వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు.

అనంతవరం హైస్కూల్‌ను సందర్శించిన పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సందర్శన

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని అనంతవరం పూర్వ విద్యార్థులైన కనకమెడల శివశంకర్, వెంపటి సత్యనారాయణ స్థానిక ఉన్నత పాఠశాలను సందర్శించారు. హెచ్ఎం కామినేని శ్రీనివాసరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. శివ శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మోడల్ స్కూలుగా చూడాలని కోరారు. దానికోసం ఎప్పుడూ తాను సిద్ధంగా ఉంటానని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు మంచి నడవడిక, అలోచనతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. సత్యనారాయణ మాట్లాడుతూ ఈనాటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యా యులు మనకి అందుబాటులో ఉన్నారని అన్నారు. గ్రామ పెద్దలు సహకారం ఉన్నదని అన్నారు. ప్రతి ఏటా 1997-98 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులకు ప్రైజ్ మనీ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు నాగళ్ళ కృపారావు, నాగళ్ళ రాంబాబు 10వ తరగతిలో మొదటి, రెండు, మూడు ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొనిగల సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రేపల్లె

శ్రీనివాసరావు

బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ ఇప్పటికే వివిధ గ్రామాల్లో పర్యటించి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీఆర్వోలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. మండలంలో 20సెంటీమీటర్ల వర్షం నమోదైనట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం తహశీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9505322959 నంబర్లో ప్రజలు అత్యవసర సేవలు పొందవచ్చని తెలిపారు. వర్షాలకు ఆస్తి, ప్రాణ నష్టం, ఇల్లు కూలిపోవడం వంటి సంఘటనలు జరిగినప్పుడు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

కాలేజ్ ఈవెంట్ ఎంపికకు ఆహ్వానం

ప్రజాశక్తి - వేటపాలెం

ఒంగోలు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఆధ్వర్యంలో బిబిహెచ్ కాలేజీలో ఇంటర్ కాలేజ్ ఈవెంట్ ఎంపికల్లో భాగంగా బ్యాడ్మింటన్ యువతీ, యువకులు వెయిట్ లిఫ్టింగ్ యువతీ యువకులు బెస్ట్ ఫిజిక్ సంబంధించిన ఎంపికలు జరుగుతాయని బిబిహెచ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి ఆదిలక్ష్మి తెలిపారు. బ్యాడ్మింటన్ విభాగం అక్టోబర్ 19, 20తేదీల్లో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు, అక్టోబర్ 25, 26తేదీల్లో జరుగుతాయని తెలిపారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ అనుబంధ కళాశాల్లో డిగ్రీ, పీజీ, బీఈడీ, ఫార్మసీ చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు.

ఉధృతంగా దుద్దుకూరు వాగు

ప్రజాశక్తి - ఇంకొల్లు

గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని దుద్దుకూరు ఊరవాగు తోపాటు ఇతర వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దుద్దుకూరు ఊర వాగు ఉధృతి బుధవారం ఎక్కువైంది. దీంతో ఒంగోలు నుంచి నాగులుప్పలపాడు మీదగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

ప్రతి సమస్యనూ సత్వరమే పరిష్కరించండి

- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా - జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసిన ప్రతి ఒక్కరి సమస్యను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. బుధవారం ఆమె కలెక్టరేట్‌లోని జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్పటివరకు వచ్చిన ఫోన్ కాల్స్ వివరాలను సిబ్బంది నమోదు చేసిన తీరును పరిశీలించారు. ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారుల దష్టికి తీసుకు వెళుతున్న విధానంపై ఆరా తీశారు. అనంతరం ఫిర్యాదుదారులతో కలెక్టర్ ప్రత్యేకంగా ఫోన్‌లో మాట్లాడారు. కాల్ సెంటర్ దష్టికి తీసుకువచ్చిన సమస్య పరిష్కారం అయ్యిందా, అధికారులు ఎంత సేపటికి స్పందించి సమస్యను పరిష్కరించారు వంటి వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత శాఖలను సమన్వయం చేయాలని కంట్రోల్ రూమ్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శ్రీలత, విపత్తుల నిర్వహణ విభాగ డిపిఎం మాధురి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు ఉన్నారు.

కంట్రోల్‌రూమ్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్

నేడు పాఠశాలలు, కళాశాలలకు సెలవు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వాయుగుండం ప్రభావంతో ఈనెల 17న భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించటంతో జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, అన్ని యాజమాన్యాలలోని పాఠశాలలు, కళాశాలలకు గురువారం కూడా సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావద్దని ఆమె సూచించారు. భారీ వర్షాలతో ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధమై కలెక్టర్ తెలియజేశారు.

కేంద్ర ప్రాజెక్టుల పురోగతిపై ఎంపీ చర్చలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి) సభ్యులు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం బెంగళూరులో మిగతా కమిటీ సభ్యులతో నిర్వహించిన 3 సమావేశాలలో పాల్గొన్నారు. ఆడిటర్ జనరల్ ఇచ్చిన నివేదికలపై 3 కేంద్ర ప్రాజెక్టుల నిర్వహణ, పురోగతిపై పరిశీలన జరిపారు.

మొదటి సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ - రెవెన్యూ శాఖ, కర్నాటక, గోవా రీజియన్ ప్రతినిధులతో సమావేశమై ఆదాయ పన్ను శాఖలో "తనిఖీలు - పెట్టుబడులు - చర్యల అంచనాపై" ఆడిట్ పనితీరుపై చర్చించారు. రెండవ సమావేశంలో అంతరిక్ష శాఖ, ఇస్రో, విక్రం సారాభాయ్ సంస్థల ప్రతినిధులతో సమావేశమై "జీసాట్ శాటిలైట్ సమర్థత వినియోగం, స్పెషల్ గ్రేడ్ కార్బన్ ఫైబర్ అభివద్ధి" విషయాలపై ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి చర్చించారు. మూడవ సమావేశంలో కేంద్ర కొత్త పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ, కర్నాటక ప్రభుత్వ, ఇండియా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్, బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రతినిధులతో సమావేశమై "ఇంధన రంగంలో మార్పుల కొరకు జరుగుచున్న విధాన చర్యలపై చర్చలు జరిపారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపీ మాగుంట

డిప్యుటేషన్ పోస్టుల్లో

మున్సిపల్ టీచర్స్‌కు అవకాశమివ్వాలి

యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎన్‌సిఇఆర్‌టి డిప్యుటేషన్‌పై పనిచేసే పోస్టులలో అర్హత ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఎన్‌సిఇఆర్‌టి డిప్యుటేషన్ ప్రాతిపదికన అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ పాఠశాల విద్యా శాఖ జారీ చేసిందని, ఈ పోస్టులకు ప్రభుత్వ, జిల్లా పరిషత్ వారికి మాత్రమే అర్హులని చెప్పటం సరికాదన్నారు. అర్హత ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయులకు కూడా దరఖాస్తు చేసుకోవటానికి అనుమతించాలన్నారు. 010 హెడ్‌లో జీతాలు తీసుకునేవారు అని చెబుతూనే మున్సిపల్ ఉపాధ్యాయులను మినహాయించటం సరికాదన్నారు. తక్షణమే నోటిఫికేషన్‌లో మున్సిపల్ ఉపాధ్యాయులకు కూడా అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకునేలా సవరణ చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓవి వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు డిమాండ్ చేశారు.

'సూత్రధారిని వదిలి పాత్రధారులను పట్టారు..'

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది బదిలీలలో జరిగిన అవకతవకలు, ఆర్థిక అవినీతి లావాదేవీలకు ప్రధాన సూత్రధారిగా ఉన్న పూర్వ డిపిఓను వదిలివేసి,పాత్రధారులుగా ఉన్న ఏ.ఓ, జూనియర్ అసిస్టెంట్స్ పై వేటు వేయడం హాస్యాస్పదంగా ఉందని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి. వీరభద్రాచారి అభిప్రాయపడ్డారు. ఒంగోలులోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పూర్వ డిపిఓ ఫోన్‌పే లావాదేవీలను పరిశీలిస్తే వాస్తవాలు వెల్లడవుతాయని చెప్పారు.

తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

- లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- యుద్ధ ప్రాతిపదికన పూడికతీత పనులు
- కార్పొరేషన్ అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టడంతో పాటు ప్రజలకు తాగునీరు, విద్యుత్‌కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి బుధవారం ఉదయం ఒంగోలు నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. తొలుత కలెక్టర్ మదర్ థెరిస్సా కాలనీని సందర్శించి, నల్లవాగును, అక్కడ పరిస్థితులను పరిశీలించి ఆ ప్రాంత వాసులతో మాట్లాడారు. ఈ కాలనీలో వర్షం నీరు నిల్వకుండ అవసరమైన పూడికతీత పనులు చేపట్టాలని, విద్యుత్ కు తాగునీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

కాలనీల్లో పర్యటిస్తున్న మేయర్, మున్సిపల్ అధికారులు

అనంతరం జిల్లా కలెక్టర్ బి.ఎస్ ఆర్ కాలనీని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక దష్టి సారించి వర్షం నీరు నిల్వఉండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒంగోలు నగరంలోని లోతట్టు ప్రాంతాలైన కేశవరాజుగుంట, బలరాంకాలనీ, నేతాజీ కాలనీ, నెహ్రూ నగర్, మదర్ థెరిస్సా కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా ను రెడ్ జోన్ గా ప్రకటించటంతో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట, నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మి ప్రసన్న, శానిటరీ సూపర్‌వైజర్ పిచ్చయ్య, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మండువవారిపాలెంలో 'పల్లె పండుగ'

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

'పల్లె పండుగ' పేరిట గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. 'పల్లె పండుగ' కార్యక్రమం ఒంగోలు మండలంలోని దశరాజుపల్లె, మండువారిపాలెం గ్రామాలలో బుధవారం నిర్వహించారు. ఒంగోలు మండలానికి చేరుకున్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో 70 లక్షల అభివద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే దామచర్ల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామసభల్లో తీసుకున్న తీర్మానాలను అనుగుణంగా ఈనెల 20 వరకు "పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు" జరుగుతాయన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో ఏ పనులైతే మంజూరయ్యాయో వాటిని పల్లెపండుగ కార్యక్రమం పూర్తయ్యే నాటికి ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జనార్ధన్

అంధకారంలో మార్కాపురం వైద్యశాల

- ఇబ్బందులు పడ్డ గర్భిణులు, బాలింతలు, ఇతర రోగులు
- తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం 'ప్రభుత్వ సర్వజన వైద్యశాల'లో అంధకారం నెలకొంది. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో వైద్యశాలలోని రోగులు ఇక్కట్లకు గురయ్యారు. ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. వైద్యశాలలో సంబంధిత అధికారుల పర్యవేక్షణలో లోపంతో తరచూ ఇలా జరుగుతోందని విమర్శలు లేకపోలేదు.

మార్కాపురంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అధికారుల బాధ్యాతారాహిత్యం కొట్టొచినట్లు కనిపిస్తోంది. తరచూ విద్యుత్‌లో అంతరాయం కలుగుతున్నా శాశ్వత పరిష్కారానికి చొరవ చూపడం లేదు. విద్యుత్ లేని సమయంలో జనరేటర్ నిర్వహణ అవసరం. అందుబాటులో జనరేటర్ ఉండీ కూడా ఉపయోగించుకోలేని స్థితిలో వైద్యశాల అధికారులు ఉన్నారు. బుధవారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ విషయాన్ని కూడా తక్షణమే విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయలేదని తెలిసింది. సమాచారం ఇవ్వడంలో జాప్యం జరగడంతో విద్యుత్ శాఖ మరమ్మతుల్లో జాప్యం జరిగింది. చివరకు రాత్రి ఏడు గంటలకు విద్యుత్‌ను పునరుద్ధరించారు. విద్యుత్ లేని సమయంలో అందుబాటులో ఉన్న జనరేటర్‌ను సిద్ధం చేసుకోవాల్సి ఉంది. దాన్ని అవసరమైన సమయాల్లో వినియోగించకపోవడంతో అదీ మొరాయించినట్లు తెలిసింది. విద్యుత్ స్తంభాల నుంచి వచ్చే విద్యుత్ లైన్ మరమ్మతులకు గురైంది. దీంతో వైద్యశాలలో విద్యుత్ సమస్య తలెత్తింది. ఇదే సమయంలో జనరేటర్‌పై విద్యుత్ సరఫరా జరగాలి. ఆ జనరేటర్ ద్వారా కూడా విద్యుత్ సరఫరా జరగలేదు. ఇదేమని ప్రశ్నిస్తే కారణాలు వంద చెబుతూ బాధ్యులు తప్పించుకోవడం జరుగుతోంది.

అంధకారంలో ఇబ్బందులు పడుతున్న పేషెంట్లు

వైద్యులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

ఉదయం నుంచి రాత్రి వరకు వైద్యశాలలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో రోగుల అవస్థల చెప్పజాలదు. వైద్యశాలలోని వార్డుల్లో మరింత నరకం అనుభవించారు. ఫ్యాన్లు తిరగక... గాలి ఆడక చిన్నారులు, గర్భిణీ స్త్రీలు అసౌకర్యానికి గురయ్యారు. వార్డుల్లో రోగులు కూడా విద్యుత్ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూడాల్సి వచ్చింది. విద్యుత్ సరఫరా లేకపోవడంతో అత్యవసర విభాగాలన్నీ పనిచేయలేదు. కేవలం ఓపిలో మాత్రమే సిబ్బంది, వైద్యులు సేవలందించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని మరోసారి నివారించేందుకు చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు. విద్యుత్ ఏ సమయాన నిలిచినా... జనరేటర్ వినియోగంలో ఉండేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

మార్కాపురం ఆసుపత్రిలో ఉదయం నుంచి కరెంటు లేన విషయం తెలుసుకున్న సబ్ కలెక్టర్ త్రివినాథ్ బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం నుంచి కరెంటు లేకపోవడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్, మేనేజ్మెంట్‌పై మండిపడ్డారు. హాస్పిటల్లో జనరేటర్ ఉండి కూడా ఎందుకు ఉపయోగించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి సంబంధం లేని వ్యక్తులు రాత్రి పూట ఐసీయూలో నిద్రించడంపై సూపరింటెండెంట్, వైద్యులను ఆరా తీశారు.